షరతుల్లేని రుణమాఫీ చేయాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, ఆగస్టు 25 : షరతుల్లేని రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంవీఎన్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలని, తెల్లరేషన్ కార్డు నిబంధన ఎత్తి వేయాలన్నిరు. ఈ నెల 29న సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తాసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : డాక్టర్ రమేశ్‌చంద్ర

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఐఎంఏ పూర్వ కార్యదర్శి డాక్టర్ రమేశ్‌చంద్ర

బొడ్రాయి బజార్, ఆగస్టు 25 : దేశంలో సంచలనం సృష్టించిన కోల్‌కతా జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి, హత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎంఏ పట్టణ పూర్వ కార్యదర్శి డాక్టర్ రమేశ్ చంద్ర అన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎంవీఎన్ భవన్‌లో ప్రజాసంఘాలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాములు, సైదులు, గోపి, యాకలక్ష్మి, ఎం.సైదమ్మ, ఎం.రాంబాబు, ఎం.శేకర్, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

ఉద్యమకారులకు 250 గజాల్లో ఇల్లు నిర్మించి ఇవ్వాలి : అంజిరెడ్డి

సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కొండేటి సుధాకర్‌కు నియామకపత్రం అందిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షుడు అంజిరెడ్డి

బొడ్రాయిబజార్, ఆగస్టు 25 : ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి వారికి పింఛన్‌తో పాటు ఉచిత వైద్యం, ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సామ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా మలిదశ ఉద్యమకారులకు 250గజాల్లో ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1400 మంది అమరవీరుల కుటుంబాలకు రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. సమస్యలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేసి పలు తీర్మాణాలు రూపొందించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులను ప్రకటించారు. ఉద్యమకారులు కుసుమ సిద్ధారెడ్డి, కోతి మాధవి, మధుసూదన్‌రెడ్డి, దయాకర్, మాతంగి విజయ్, బారీ ఖాన్, ఉపేందర్ ఉన్నారు.

యమలోకంలో భూలోక పాపులు నాటిక ప్రదర్శిస్తున్న జానపద కళాకారులు

కొనసాగుతున్న జానపద నాటకాలు

హుజూర్‌నగర్, ఆగస్టు 25 : పట్టణంలో తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటకాలు ఆదివారం రెండో రోజు కొనసాగాయి. యమలోకంలో భూలోక పాపులు అనే నాటిక వీక్షకులను కట్టి పడేసింది. అనంతరం కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు శ్రోతలను అలరించాయి. కార్యక్రమంలో కళాకారులు దొంతగాని సత్యనారయణ, భిక్షం, వెంకటేశ్వర్లు, సుకన్య, గోవిందు, కిశోర్, వినోద్, నాగయ్య పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరామ్

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి: టీయూటీఎఫ్

తిరుమలగిరి, ఆగస్టు 25 : విద్యా వ్యవస్థపై పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఎంపీఈఓ పోస్టులను సృష్టించి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లచ్చిరాం ప్రభుత్వాన్ని కోరారు. మండల జడ్పీహెచ్‌ఎస్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ ఎంఈఓలకే ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ 26 జిల్లాల్లో ఇన్‌చార్జి డీఈఓలు విధులు నిర్వహిస్తున్నారని, డీప్యూటీ డీఈఓకు సంబంధించి 64పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 523 మండలాల్లో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఓక్కో ఇన్‌చార్జి ఎంఈఓ రెండు నుంచి 12 మండలాలను పర్యవేక్షించాల్సి వస్తుండడంతో పని భారం పెరిగి పర్యవేక్షణ సరిగా ఉండడం లేదన్నారు. దీంతో ఉపాధ్యాయుల పనితీరు, బోధన, హాజరు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ వంటివి పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకీకృత సర్వీస్ నిబంధనల అంశం తేలితేనే ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుందని ప్రత్యామ్నాయంగా ఎంపీఈఓ పోస్టులు సృష్టించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బేర దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి కైలాసం, దామెర శ్రీనివాస్, వనం దశరథ, కస్తూరి కిషన్ ప్రసాద్, మామిడి అరవింద్, ఉట్కూరి జానకిరాములు, డి.రవికుమార్, ఎర్రంశెట్టి చలమంద రావు, గద్దల చంద్రశేఖర్, శివరాత్రి వెంకన్న, మహ్మద్ షఫి, నోముల వెంకన్న పాల్గొన్నారు.

ఉచితంగా ఎండోస్కోపి

హుజూర్‌నగర్, ఆగస్టు 25 : పట్టణంలోని శ్వేత దవాఖానలో ఆదివారం ఉచితంగా ఎండోస్కోపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు సునీల్ కుమార్ చౌదరి, అట్లూరి శ్వేత మాట్లాడుతూ గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు ఎండోస్కోపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల కోసం వేలాది రూపాలయ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

సూర్యాపేటలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మకు సమర్పించడానికి బోనాలు ఎత్తుకొస్తున్న మహిళలు

ఘనంగా బోనాల పండుగ

సూర్యాపేటలో..

మఠంపల్లి/ సూర్యాపేట టౌన్, ఆగస్టు 25 : మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం, చౌటపల్లి గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ జాతరను ఘనంగా జరిపారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం బోనాలు సమర్పించారు.

బోనాలెత్తుకొస్తున్న శివసత్తులు

గ్రీన్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా నరేందర్

బొడ్రాయిబజార్, ఆగస్టు 25 : పట్టణానికి చెందిన గ్రీన్‌క్లబ్ ట్రస్టు నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. 2024-27 సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా ముప్పారపు నరేందర్, ఉపాధ్యక్షులుగా మారం పవిత్ర, చల్లా లక్ష్మి కాంత్, బొలిశెట్టి మధు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గండూరి కృపాకర్, కార్యవర్గ సభ్యులుగా మీలా మహాదేవ్, సోమా హేమమాలిని, ముప్పారపు నాగేశ్వర్ రావు, గెల్లి అంజన్‌ప్రసాద్, గుండా కిరణ్‌కుమార్, మాడిశెట్టి శ్రీనివాస్, నల్లపాటి శ్రీధర్, జెల్లా ప్రసాద్, మిర్యాల వెంకటేశ్వర్లు, పీవీ లక్ష్మీ నారాయణ ఎన్నికయ్యారు. మట్టి వినాయక విగ్రహాలు, సహజ రంగులతో హోలి, జల సంరక్షణ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రణ, స్టీల్ బ్యాంక్, చేతి సంచుల పంపిణీ తదితర కార్యక్రమాలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని నూతన కమిటీ నిర్ణయించింది.

ఏకీకృత పింఛన్ విధానం ఆమోదయోగ్యం కాదు

బొడ్రాయిబజార్, ఆగస్టు 25 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏకీకృత పింఛన్ విధానం ఎట్టి పరిస్థితుల్లో ఉద్యోగులకు ఆమోదయోగ్యం కాదని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల నుంచి చందా తీసుకొని ఇచ్చే పింఛన్‌ను ఒప్పుకోరని పేర్కొన్నారు. పాత పింఛన్ విధానం తప్ప మరేదీ ఉద్యోగులకు మేలు చేయదని స్పష్టం చేశారు. 30 ఏండ్లు ఉద్యోగం చేసి విరమణ చేసిన అనంతరం ఉద్యోగికి సరైన ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు.

రైతుల పాలిట శాపంగా రుణమాఫీ : బీఆర్ఎస్

నూతనకల్, ఆగస్టు 25 : రుణమాఫీకి ప్రభుత్వం పెట్టిన నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు విడుతల్లో రూ.2 లక్షల రుణాలు మాఫీ కాకపోతే త్వరలో అమలు చేస్తామని రైతులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ విషయంలో పెట్టిన కొర్రీలను కాంగ్రెస్ శ్రేణులు సైతం తప్పుబడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య, నాయకులు గాడ్దల లింగరాజు, బత్తుల సాయిలు, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, మొగుళ్ల వెంకన్న, కనకటి మహేశ్‌గౌడ్, ఉప్పుల వీరుయాదవ్, కోత్వాల మహేశ్, వీర మల్ల యాదగిరి, బోయిని మహేశ్ ఉన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి : శంకర్‌యాదవ్

నూతనకల్, ఆగస్టు 25 : బీసీ కులగణన చేపట్టాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు కాస శంకర్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా బీసీ కులగణన చేపట్టలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ నేటికీ దానిపై మాట్లాడక పోవడం సిగ్గుచేటని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తుండడంతో గ్రామల్లో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు ఏడుకొండలు, రాఘవేంద్ర, రాజేశ్, లింగస్వామి, జానకిరాములు, హనుమంతు తదితరులున్నారు.

ఆర్థికసాయం

ఆర్థికసాయం అందిస్తున్న భద్రాచలం

నూతనకల్, ఆగస్టు 25 : మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామానికి చెందిన అక్కిన పల్లి భిక్షం ఇటీవల అనారోగ్యాంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన గంధసిరి భద్రాచలం ఆదివారం భిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల నగదు, బియ్యం అందించారు. ఆయన వెంట రవల శంభయ్య, నారాయణ, మధార్ మనోజ్ ఉన్నారు.

దేవరకొండ ఏరియా ఆస్పత్రిలో ఆరుగురి సిబ్బంది సస్పెన్షన్

చందంపేట(దేవరకొండ), ఆగస్టు 25 : దేవరకొండ ఏరియా ఆస్పత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జాయింట్ కలెక్టర్ పూర్ణ చందర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ మంగ్తా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రాత్రి గర్భిణి ప్రసవం కోసం కాగా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వి రణ చేపట్టిన జేసీ ఈ మేరకు సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. నలుగురు శానిటరీ సూపర్‌వైజర్లు ఉండగా, ఇద్దరు వర్కర్లు సస్పెండ్ అయిన వారిలో ఉన్నారు.

నేడు గురుకుల ఒకేషనల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

హాలియా, ఆగస్టు 25 : నల్లగొండ ఎస్ఎల్‌బీసీలో పోప్ జాన్ పాల్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న అనుముల మండలానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఒకేషనల్ కోర్సులో 7 సీట్లకు సోమవా రం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీలో 5 ఫార్మా టెక్నాలజీలో 2 సీట్లు ఖాళీగా ఉన్న ట్లు ఆయన వివరించారు. ఐదుగురు ఎస్సీ, ఒకటి ఓసీ, మరొకటి ఎస్టీకి అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సీటు కావల్సిన అభ్యర్థులు ఉదయం 10 నుంచి మ ధ్యాహ్నం 2 గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నల్లగొండలోని ఎస్ఎల్‌బీసీలో పోప్ జాన్ పాల్ జూనియర్ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. వివరాల కోసం 7995 010667, 7989594519 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

హాలియా, ఆగస్టు 25 : హాలియాకు చెం దిన డేగావత్ వనిత హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. హాలియా ఎస్ఐ సతీశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన డేగావత్ వనిత (32) రాంబాబు, భార్యా భర్తలు. వీరికి పదేండ్ల క్రితం వివాహమైంది. భార్యా భర్తల మధ్య గొడవ కారణంగా వనితఈ నెల 22న గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా ఈ నెల 24న సాయం త్రం మృతి చెందినది. మృతురాలి సోదరుడు సభావత్ రంగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వనిత మృత దేహానికి నాగార్జున సాగర్ కమలానెహ్రూ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

డీసీఎంను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు.. క్లీనర్ మృతి

మిర్యాలగూడ(వేములపల్లి), ఆగస్టు 25: ఆగి ఉన్న డీసీఎంను వెనుక నుంచి ట్రావెల్ బస్సు ఢీకొట్టడంతో బస్సు క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులోగల నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్నింగ్ స్టార్ ట్రావెల్ బస్సు రాత్రి 8 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల నుంచి 27 మంది ప్రయాణికులతో బయల్దేరింది. రాత్రి సుమారు 2గంటల సమయంలో వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులోని మహర్షి మిల్లు వద్ద రోడ్డు వెంట ఆగి ఉన్న డీసీఎంను అతి వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. బస్సు క్లీనర్ దావాల దావీద్ (40) పడి అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఈ ఘటనలో బస్సులోని డ్రైవర్ కేసాని మురళీ కృష్ణతో పాటు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా వారిని వేరొక బస్సులో తమ గమ్య స్థానాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఏఎస్ఐ నరసింహారావు తెలిపారు. కాగా మృతుడు దావీద్ చిలకలూరి పేట వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటుండగా అతనికి ముగ్గురు ఆడ పిల్లలు.

అదుపు తప్పి ట్రావెల్ బస్సు బోల్తా

వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. స్తానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఎల్‌వీఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు శనివారం సాయంత్రం 5గంటలకు జగిత్యాల నుంచి 30 మంది ప్రయానికులతోపాటు ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్‌తో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పామూరుకు బయల్దేరింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో మండల కేంద్రంలోని ఎన్ఎస్పీ కాలనీ సమీపంలోకి రాగానే బస్సు ముందు గల ఎడమ టైర్ పేలి ఒక్కసారిగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని రోడ్డు అవతల వైపునకు వెళ్లి బోల్తా పడిందన్నారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు స్వల్పంగా గాయపడిన ప్రయాణికులను వెంటనే ఇతర బస్సులో ఎక్కించి పంపించారు. అనంతరం క్రేన్‌తో బస్సును లేపి రోడ్డు పక్కకు పెట్టారు.

1998-99 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

2000-01 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నేరేడుచర్ల, ఆగస్టు 25 : పట్టణంలోని ప్రగతి విద్యాలయంలో 1998-99, 2000-2001 సంవత్సరాల్లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం వేర్వేరుగా సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు ఒక్కటై నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా గడిపారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొప్పుల భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ కొప్పుల రంగారెడ్డి, నాటి ఉపాధ్యాయులు పుల్లారెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సైదిరెడ్డి, రమేశ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న రూప్లా తండా ప్రజలు

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి తండా వాసుల కృతజ్ఞతలు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 25 : మండల పరిధిలోని రూప్లా తండా కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడంతో తండా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ఆదివారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ కప్పి, బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాంకుడోతు నాగరాజు, సేవానాయక్, గన్నారెడ్డి, రమణారెడ్డి, భిక్షం, జయేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టు తాళ్లపల్లి రాజు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదివారం ఆయన్ను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను వివరాలు అడిగి ధైర్యం చెప్పారు. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు ఉన్నారు.

ఆయా విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రికెట్ జట్లు

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

బొడ్రాయిబజార్, ఆగస్టు 25 : ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు వరంగల్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి వన్ డే లీగ్ క్రికెట్ మ్యాచ్‌కు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ క్రికెట్ అకాడమీలో అండ ర్ 16, 19, 25 జిల్లా జట్లను ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా 90మంది క్రీడాకారులు హాజరు కాగా మూడు విభాగాల్లో మొత్తం 45మందిని ఆయా విభాగాల్లో జిల్లా జట్టుల్లోకి ఎంపిక చేసినట్లు రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కె.శ్రీకాంత్‌రెడ్డి, కోచ్ సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

వర్ధమానుకోట వాసికి ఓయూ డాక్టరేట్

కృష్ణారెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంటున్న రామచంద్రు

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 25 : నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన మట్టిపెల్లి రామచంద్రుకు ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డి పర్యవేక్షణలో చేసిన పలు పరిశోధనలకు గాను ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. రామచంద్రు వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్‌లోనే పదో తరగతి వరకు చదివి ఉన్నత విద్యను హైదరాబాద్‌లో చదివారు. ఎంజీయూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ గణితశాస్త్రం పై ఆసక్తి, కొత్త ఆవిష్కరణలు చేయాలన్న తపనతో పీహెచ్‌డీలో చేరి ఉత్తమ జార్నల్స్‌లో పరిశోధన చేయడంతో ఓయూ డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్శిటి నుంచి పట్టా అందుకోవడంపై ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రామచంద్రును అభినందించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : రామస్వామి

రామాలయ ఆవరణలో మొక్క నాటుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, ఆగస్టు 25 : పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి అన్నారు. మండలంలోని రామాలయ ఆవరణలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. మానవాళి మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, జిల్లా చైర్ పర్సన్ బట్టు మధు, సభ్యులు కృపాకర్, నరసింహస్వామి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఎడవల్లి సత్యనారాయణరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, చిత్రం విశ్వనాథం, కీత కనకయ్య, గంట రంగారెడ్డి, చిలకరాజు శ్రీను, ధనుంజయనాయుడు, నాగార్జున ఉన్నారు

కృష్ణమాచార్యుల శత జయంతి


సంగీత విధ్వాంసులను సన్మానిస్తున్న రామకృష్ణసేవా సమితి సభ్యులు

హుజూర్‌నగర్, ఆగస్టు 25 : పట్టణంలోని రామకృష్ణ సేవా సమితిలో ఆదివారం సాహిత్య కళా నిధి, ఉత్తమ వాగ్గేయకారుడు కృష్ణమాచార్యుడి శత జయంతిని ఆదివారం నిర్వహించారు. వారి కుమారులు ఎన్పీ బుచ్చయ్య సంగీత కచేరి ఆకట్టుకుంది. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు ముడుంబ జగన్నాథచార్యులు, రంగాచార్యులు, గుండారమేశ్, కాంతయ్య, నందయ్య, రాంరెడ్డి, గెల్లి విద్యాసాగర్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయానికి టేకు దర్వాజ బహూకరణ

గర్భగుడికి టేకు దర్వాజను ప్రతిష్టిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 25 : జిల్లా కేంద్ర